క్లుప్తంగా

నేడు కాలేయ స్క్రీనింగ్ టెస్ట్



నిజామాబాద్ నాగారం: నగరంలో మంగళవారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్–తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కాలేయ ఫైబ్రో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు తెలిపారు. నగరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి మదన్మోహన్, నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాద్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రాధా కిషన్ పూర్ణచంద్ర రావు, సిర్ప లింగయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఖలీల్‌వాడి: వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఎంవీఐ కిరణ్ తెలిపారు. ప్రతిఒక్కరూ నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరుగవన్నారు. జిల్లా కేంద్రంలోని నాగారంలోగల ఆర్టీఏ కార్యాలయంలో సోమవారం ఆయన రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. ఎంవీఐ మాట్లాడుతూ.. బైక్‌పై నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎంవీఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరావాలి




నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. పాదయాత్ర నేపథ్యంలో సోమవారం పీహెచ్‌సీల అధికారులకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ వినతిపత్రం సమర్పించారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నేడు బోర్గం బ్రిడ్జి నుంచి పులాంగ్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించనునుట్లు తెలిపారు. రేవతి, బాలమణి, లలిత, మానస, రేణుక, శోభ, రేణుక, రేఖ, రాజ కళ, సాహిర, స్వప్న, శోభ, రేణుక, రాధా, గంగామణి లలితలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఖేల్ క్రీడోత్సవాలు




నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడోరోజు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ భారత్ క్రీడోత్సవాలు కొనసాగాయి. సోమవారం క్రీడలకు ముఖ్యఅతిథిగా న్యాయవాది అంజలి పాల్గొని ప్రారంభించారు. ఇందూర్ విభాగం కన్వీనర్ శశిధర్. జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్. నగర అధ్యక్షులు వెంకటేశ్, సునీల్, బాలకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి కృషి



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాల అధ్యాపకులు సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిశారు. న్యాక్ కమిటీ త్వరలో కళాశాలను సందర్శించనున్న నేపథ్యంలో కళాశాలలోని మౌలిక వసతుల గురించి వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి, దండు స్వామి, రామస్వామి, గంగాధర్, వినయ్ కుమార్, ముత్తెన్న, జయప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



నిజామాబాద్ అర్బన్: నగరంలోని రామకృష్ణ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవీఐ కిరణ్ మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. రాహుల్, వర్షా, నిహంత్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

వార్డు సభల షెడ్యూల్ ఖరారు

- నగరంలో నేటి నుంచి ఈనెల 24 వరకు నిర్వహణ
- 8 టీమ్‌ల నియామకం



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: నగర పరిధిలో వార్డు సభల షెడ్యూల్ ఖరారైంది. నేటి నుంచి నిర్వహించనున్న సభల కోసం అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న సంక్షేమ పథకాల కోసం అర్హులను ఎంపిక చేయుటకు ఇటీవల అధికారులు సర్వే నిర్వహించారు. అనంతరం అర్హుల పేర్లను వార్డు సభలలో ప్రకటించనున్నారు. అందులో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 వార్డులలో సభలను ఈనెల 21 నుంచి 24 వరకు నిత్యం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు నిర్వహించనున్నారు. స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన మున్సిపల్ అధికారులతో కూడిన బృందం సభలు నిర్వహించనున్నారు. సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు ఎంపికకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోనివారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వనున్నారు.

దరఖాస్తులు ఇలా..

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రేషన్ కార్డులు కోసం 7,065 మంది, ఇందిరమ్మ ఇళ్ల కోసం 67,000 మంది, రైతు భరోసా కోసం 1,050 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం నగరంలో వర్తించదన్నారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు వివరించారు. వార్డు సభల కోసం 8బృందాలను అధికారులు నియమించారు. ఇందులో బల్దియాలోని అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని నియమించారు. సభలు జరుగుతున్న సమయం, ప్రదేశాన్ని స్థానిక కార్పొరేటర్లుకు, ఇతర అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చారు. సభలను మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ఎస్.శంకర్, మున్సిపల్ కమిషనర్ ఎస్.దిలీప్ కుమార్ పర్యవేక్షించనున్నారు.

వార్డు సభలు..

21న 6,7,10,16,21, 29,31, 41, 42, 49,50, 60 డివిజన్లు

22న 8,13,14,23,32,43,44, 46,51,52,54,

23న 11,12,33, 34, 38,39, 45,47,48,53, 55,57

24న 1, 2,3,4,5,9,15,22,30,40, 58, 59

గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొనాలి

డిచ్‌పల్లి: నేటి నుంచి గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొనాలని మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ సోమవారం తెలిపారు. సభల కోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు వారు పేర్కొన్నారు. ఒక్కో బృందంలో అధికారితో పాటు నలుగురు సభ్యులు ఉంటారు. ఈ బృందం సభ్యులు తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలను నిర్వహిస్తారు. సభల్లో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీకి సంబంధించి లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించనున్నారు. జాబితాలో అర్హుల పేర్లు లేకుంటే వారి నుంచి దరఖాస్తులను సైతం స్వీకరించనున్నారు.

డిచ్‌పల్లి మండలంలో గ్రామ సభలు..

21న ధర్మారం(బి), నడిపల్లి, దూస్‌గాం, కొరట్‌పల్లి, రాంపూర్, నడిపల్లి తండ, నక్కలగుట్ట తండ, కొరట్‌పల్లి తండ, నర్సింగ్‌పూర్

22న మెంట్రాజ్‌పల్లి, దేవుపల్లి క్యాంప్, డిచ్‌పల్లి, యానంపల్లి, సాంపల్లి, నాకాతండ, సుద్దపల్లి, డిచ్‌పల్లి తండా, యానంపల్లి తండా, సాంపల్లి తండా

23న ఘన్‌పూర్, ఆరేపల్లి, ముల్లంగి, సుద్దులం, మిట్టాపల్లి, వెస్లీనగర్ తండా, బర్ధిపూర్, మిట్టపల్లి తండా

24న అమృతాపూర్, దేవనగర్ క్యాంప్, బీబీపూర్, లింగసముద్రం, కమలాపూర్, గొల్లపల్లి, బీబీపూర్ తండా



మోపాల్‌లో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: నేటి నుంచి మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలకృష్ణ సోమవారం తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మాలతి, ఏవో వెంకటేష్, ఎంపీవో రాకేష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 21నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సతీష్‌కుమార్ తెలిపారు. 21న బాలనగర్, గన్యాతండా, పుప్పాలపల్లి, మాదాపూర్, నల్లగుట్ట తండా,వివేక్‌నగర్, సికింద్రాపూర్, చాంద్‌మియా బాగ్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. 22న లక్ష్మాపూర్, అర్గుల్, నారాయణ్‌పేట్, కలిగోట్, చింతలూర్, కేశ్‌పల్లి, పడకల్, కొలిప్యాక్, 23న జక్రాన్‌పల్లి, మనోహరాబాద్, బ్రాహ్మణ్‌పల్లి, తొర్లికొండ, మునిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయని తెలిపారు.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని గ్రామ పంచాయతీలో నేటి నుంచి గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామ్‌నారాయణ తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారిణి టీమ్‌ల ఆధ్వర్యంలో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో నేటి నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు, తహసీల్దార్ వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభల నిర్వహణపై ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సభలకు ప్రజలు హాజరు కావాలని సూచించారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని 21 పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. ఈమేరకు సోమవారం సాయంత్రం ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామసభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ నాగారం: నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆవిష్కరించారు. ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, రాజేందర్, యాదమ్మ, బేబీ రాణి, ప్రవీణ్‌రెడ్డి, రవి గౌడ్, సాల్మన్ రాజు, దేవేందర్, గంగమణి, విజయ, కమల, రాజవ్వ పాల్గొన్నారు.

తెయూ డైరీ..

తెయూ(డిచ్‌పల్లి): తెయూలో సోమవారం తెలంగాణ యూనివర్సిటీ పబ్లికేషన్ సెల్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం డైరీని వీసీ యాదగిరిరావు ఆవిష్కరించారు. పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, కంట్రోలర్ అరుణ, లావణ్య, అపర్ణ, రాంబాబు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.



సర్వేను పారదర్శకంగా చేయాలి



సిరికొండ: సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మండలంలోని తాళ్ల రామడుగులో సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. సర్వేకి సంబంధించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సరిపల్లితండా వద్ద గల కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి,తహసీల్దార్‌రవీంద్రరావు సిబ్బంది ఉన్నారు.

సిద్దిపేట ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి



నిజామాబాద్‌అర్బన్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును సోమవారం నిజామాబాద్, మెదక్ అదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాచర్ల గిరిధర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని హరీష్ రావును కోరారు.

సంక్షిప్తం

ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి సన్మానం

జక్రాన్‌పల్లి: జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయానికి సోమవారం విచ్చేసిన నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని బీజేపీ మండల నాయకులు సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్,కిసన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు క్యాతం రాజారెడ్డి, జక్కం కార్తీక్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఎక్స్‌లెన్సీ అవార్డుల ప్రదానం

నిజామాబాద్ నాగారం: నగరంలో ఆదివారం రాత్రి రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఒకేషనల్ ఎక్స్‌లెన్సీ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందజేశారు. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞానప్రకాష్, డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, కార్యదర్శి గౌరీశంకర్, సభ్యులు పాల్గొన్నారు

నూతన హెచ్‌ఎంకు సన్మానం

నిజామాబాద్ అర్బన్: నగరంలోని శంకర్ భవన్ పాఠశాల నూతన హెచ్ఎంగా బొమ్మర వేణి మల్లేష్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సోమవారం ఆయనను టీచర్లు సన్మానించారు.

తెయూ వీసీకి..

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీని సోమవారం సాయంత్రం రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన వీసీ యాదగిరిరావును కలసి సత్కరించారు. వర్సిటీ సమస్యలపై చర్చించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, సుభాష్, సుధాకర్, ఇర్ఫాన్ ఉన్నారు.

పాఠశాలకు విరాళం

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భగా నిర్వహించే సాంస్కృతిక ఉత్సవాల కోసం సోమవారం మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

యూనిఫామ్స్ పంపిణీ

మోపాల్: కులాస్‌పూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి హనుమాన్ రాజ్, డాక్టర్ ప్రత్యూష, అంగన్‌వాడీ టీచర్ రజిత ఉన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మైక్ సెట్ అందజేశారు. రమేష్, రాజ్‌కుమార్, సలాం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు నర్సింగ్ నర్సారెడ్డి శేఖర్ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్/మోపాల్: తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రాములుపై దాడి చేసిన వారిప కఠిన చర్యలు తీసుకోవాలని కోటగల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పాఠశాలలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. మోపాల్ మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

సిరికొండ: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా మరిమడ్లలో ఈనెల 24న సన్నాక సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకుడు చలపతి తెలిపారు. మండలంలోని తాటిపల్లి గ్రామంలో సోమవారం సన్నాహక సభ కరపత్రాలను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న 'లక్షల డప్పులు వేయి గొంతులు' సభకు మద్దతుగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కోరారు. ఈమేరకు వారు సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేయకపోవడం వల్ల కాలేజీల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ ప్రతినిధులు హరిప్రసాద్, సంజీవ్, సూర్యప్రకాష్, నరాల సుధాకర్, శ్రీనివాస్, అరుణ్, రమణ, నవీన్, రవి పటేల్, షేక్ రషీద్, గంగాధర్, రాజేందర్, హరికృష్ణ ఉన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/నిజామాబాద్ అర్బన్: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అలాగే పాంగ్రా శివారులో గల శ్రామికనగర్‌లో ప్రియదర్శిని మహిళా కన్సూమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కాలనీవాసుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ప్రియదర్శిని మహిళా కన్సూమర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సిలివేరి నాగమణి, మునిపల్లి సాయరెడ్డి, చిన్నారెడ్డి, లక్ష్మణ్, వినోద్, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర్, తరుణ్, భాస్కర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూడా చైర్మన్ కేశవేణు, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మేయర్ నీతూకిరణ్, డీఈవో అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కవిత ప్రొటోకాల్‌పై మాట్లాడటం హాస్యాస్పదం



మాట్లాడుతున్న గోపిడి స్రవంతిరెడ్డి

సుభాష్‌నగర్: ఎమ్మెల్సీ కవిత ప్రొటోకాల్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, బీఆర్ఎస్ పదేళ్ల పాటు రాష్ట్రంలో ప్రొటోకాల్ పాటించిందా అని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి అన్నారు. కవిత పసుపు రైతుల కంటే లిక్కర్ దందాపై ఎక్కువ ఆసక్తి చూపిందని ఆమె ఆరోపించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. పసుపు రైతుల కోసం అలుపెరగని పోరాటం చేశానని కవిత మాట్లాడిన మాటలకు ప్రజలతోపాటు బీఆర్ఎస్ నాయకులు కూడా నవ్వుకుంటున్నారని ఎద్దేవాచేశారు. ప్రపంచానికి యోగా నేర్పిన రాందేవ్ బాబాని కూడా భయపెట్టిన చరిత్ర కవితదన్నారు. పసుపు రైతులకు కవిత కనీసం సుతిలీ, దబ్బనం కూడా ఇవ్వలేదని, ఎంపీ అర్వింద్ వందల సంఖ్యలో బాయిలర్లు, పాలిషర్లు, వేల సంఖ్యలో టార్పాలిన్ షీట్లు అందించారని గుర్తుచేశారు. తాను పోరాటం చేసినప్పుడు అర్వింద్‌కు రాజకీయాలు తెలియవని కవిత పేర్కొనడం హాస్యాస్పదమని, డీఎస్ కుమారుడికి రాజకీయాలు తెలియవా అని ప్రశ్నించారు. కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక, మెట్టు విజయ్, సుక్క మధు, ఎర్రం సుధీర్, బూర్గుల ఇందిరా, వనిత, బైకాన్ సుధా, సుమిత్ర, ఆకుల హేమలత, సాయివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులను క్రమబద్ధీకరించాలి



రిలే దీక్షల్లో పాల్గొన్న ఆర్టిజన్ కార్మికులు

సుభాష్‌నగర్: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ (టీవీఏసీ) జేఏసీ చైర్మన్ సయ్యద్ సుజావత్ అలీ డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపు మేరకు నగరంలోని పవర్‌హౌజ్ ఎదుట రిలే దీక్షలను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లుగా 20వేల మంది విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్నారని, ఉద్యమ సమయంలో అప్పటి కేసీఆర్ పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చి విస్మరించారన్నారు. అప్పటి గవర్నర్ కూడా అసెంబ్లీలో తన ప్రసంగంలో ఆర్టిజన్లను విలీనం చేసినట్లు చెప్పారన్నారు. కానీ యాజమాన్యం తమను పర్మినెంట్ చేయకుండా మొదటి ఆర్డర్ రద్దు చేసి కొత్త నిబంధనలు తెరపైకి తెచ్చి నేరుగా వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పురాణాలను చదవాలి



నిజామాబాద్ రూరల్: పురాణాలు, ఇతిహాసాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్‌శర్మ అన్నారు. నగరంలోని బస్వాగార్డెన్‌లో శ్రీ శివ మహా పురాణ ప్రవచనాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. భగవంతుడి సేవల తరలించాలన్నారు. ఈ ప్రవచనాలు ఈ నెల 27 వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

10న వారాహి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నిజామాబాద్ రూరల్: నగరంలోని అమ్మవెంచర్‌లో ఫిబ్రవరి 10న వారాహి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణకర్త మంచాల జ్ఞానేందర్ సోమవారం తెలిపారు. ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం నుంచి గంగాజలంతోపాటు మట్టిని, తీసుకవచ్చానని, వాటిని భూమి పూజలో ఉపయోగిస్తారన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	74,550		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.25, 10.20
- స్క్రీన్-2 గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35 డాకు మహారాజు(తెలుగు)-4.30
- స్క్రీన్-3 డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
- స్క్రీన్-2 డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ(హిందీ)-4.30
- స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ(హిందీ)-10.00
- స్క్రీన్ -4 ఎమర్జెన్సీ(హిందీ)-12.00 ఆజాద్(హిందీ)-3.05, 10.15 పుష్ప-02(తెలుగు)-6.10

- లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
- దేవి డాకు మహారాజు(తెలుగు)
- నటరాజ్ సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)